# సున్నం వేసి...రాతలు చెరిపేసి



గోడపై రాతలు చెరిపేస్తున్న మున్సిపల్ సిబ్బంది

- అనుమతి లేదని వాల్ రైటింగ్స్‌ను తొలగించిన మున్సిపాలిటీ
- ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

కోల్‌సిటీ, ఏప్రిల్ 22: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాల్ రైటింగ్స్‌ను టౌన్ ప్లానింగ్ సిబ్బంది అనుమతి లేదనే కారణంతో గోడలకు సున్నం వేసి రాతలను చెరిపేసిన సంఘటన మంగళవారం గోదావరిఖనిలో వివాదాస్పదమైంది. ఈ సంఘటనపై రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు ఇంతకింతకు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. కాగా, ఈనెల 27 ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించి పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ ప్రాంతంలో వాల్ రైటింగ్స్ చేపట్టారు. దీనిలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట గోడలపై కూడా వాల్ రైటింగ్స్ వేయించారు. దీనితో మంగళవారం టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సున్నం వేసి ఆ గోడలపై ఉన్న రాతలను చెరిపేశారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ శ్రేణులతో కలిసి అక్కడకు చేరుకున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బందిని నిలదీశారు. అధికారుల చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి దౌర్జన్యం మరెక్కడ చూడలేదన్నారు. ఎవరు సభలు పెట్టుకున్నా వాల్ రైటింగ్స్ అనేది ఆనవాయితీ అని, కానీ బీఆర్ఎస్ అంటేనే ఇంత ఓర్వలేని తనం ఎందుకని ధ్వజమెత్తారు. గోడలపై రాతలను చూస్తేనే కాంగ్రెస్ పార్టీ నేతలకు వణుకు పుడితే రేపు రజతోత్సవ సభను చూసి ఇంకెంత భయపడుతారని ప్రశ్నించారు. గోడలపై రాతలను చెరిపేయొచ్చు కానీ, ప్రజల గుండెల్లో కేసీఆర్‌పై అభిమానాన్ని చెరిపేయలేరని, ఇది కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఈ వాల్ రైటింగ్స్ ఎవరు చెరిపేస్తున్నదో ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఇలాంటి వారి పేర్లు ఒక్కొక్కటిగా అన్ని రాసి పెట్టుకుంటున్నామనీ, తగిన మూల్యం చెల్లించాల్సిన రోజు వస్తుందని హెచ్చరించారు. మరోసారి వాల్ రైటింగ్స్ జోలికి వస్తే మున్సిపల్ ఆఫీస్‌ను ముట్టడించి గులాబీ జెండా సత్తా చూపిస్తామని తేల్చిచెప్పారు. ఆయన వెంట మాజీ పార్టీ నాయకులు బొడ్డు రవీందర్, పెంట రాజేశ్ తదితరులు ఉన్నారు.

## రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలి

జ్యోతినగర్, ఏప్రిల్ 22: ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రామగుండం నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి రామగుండంలో నిర్వహించిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో చందర్ మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారం లేకున్నా కేసీఆర్ ప్రజల వెంటే ఉంటున్నారన్నారు. పార్టీ 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలన్నారు. నాయకులు కౌశికహరి, పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్, నాయకులు నారాయణదాసు మారుతి, సిరంశెట్టి శ్రీనివాస్, మద్దికుంట శంకర్, శివరాత్రి గంగాధర్, ఉప్పరి లక్ష్మణ్, మాడిశెట్టి రవి, ఈదునూరి నర్సింగ్, కత్తెరమల్ల నర్సింగ్, ఆసాది వేణుగోపాల్, ఎండీ నాయిమ్, ఎండీ హామీద్, రఫియొద్దీన్, తాజ్, నిమ్మరాజుల రవి, కుక్క గంగాప్రసాద్, నరేశ జశ్వంత్, సాయి కృష్ణ, అనిల్, మహేందర్, మొండయ్య, అరుణ్, భాను, శ్రీనివాస్ పాల్గొన్నారు.




మంథని : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

# ఇంటర్మీడియెట్ ఫలితాల్లో విద్యార్థుల సత్తా

- ఫస్టియర్‌లో 62.45 శాతం..
- సెకండియర్‌లో 70.03 శాతం ఉత్తీర్ణత..

పెద్దపల్లి కమాన్/మంథని, ఏప్రిల్ 22 : ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లాలోని విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినట్లు జిల్లా ఇంటర్మీయేట్ నోడల్ అధికారి కల్పన తెలిపారు. మంగళవారం ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫస్టియర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా 12వ స్థానం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 11వ స్థానంలో నిలిచినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో ఫస్టియర్‌లో 3,827 మంది విద్యార్థులు పరీ క్ష రాయగా 2,390 మంది పాసై 62.45 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. సెకండియర్‌లో 3,797 విద్యార్థులకు గాను 2,659 మంది పాసై 70.03 ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ఫస్టియర్ ఎంపీసీలో మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని కే శ్రీజ (465), సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సెకండియర్ ఎంపీసీ విద్యార్థి నవీన్‌కుమార్ (980), సెకండియర్ బైపీసీ విద్యార్థి అభిషేక్ (960) గోదావరిఖని ప్రభుత్వ జూని యర్ కళాశాలకు చెందిన హెచ్ఈసీ సెకండియర్ విద్యార్థిని కే స్ఫూర్తి (978) ఉత్తమ మార్కులు సాధించినట్లు రాష్ట్ర స్థాయి జిల్లా ఖ్యాతిని చాటినట్లు కల్పన తెలిపారు. అత్తుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను నోడల్ అధికారి కల్పన, ఆయా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

**మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థినిల ప్రతిభ..**

ఇంటర్ ఫలితాల్లో మంథని మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారని అస్మా జబీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో వంద శాతం, బైపీసీలో 95.4, సెకండియర్ ఎంపీసీలో 80, బైపీసీలో 93.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ఫస్టియర్ ఎంపీసీలో నిధా (464), సాయి వర్షిణి (460), సెకండియర్ బైపీసీలో ఎన్. హర్షిత (991), ఎం. లిపిక (989) మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అస్మా జబీన్, అధ్యాపకులు అభినందించారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు గుండోజు శ్రీజ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాలల్లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. హరికశ్రీ 453, పెండ్యాల శ్రీనిధి, సిరి చందన 449, అక్షయ మహాలక్ష్మి 449, బైపీసీ విభాగంలో సుధేష్ణ 394, ద్వితీయ సంవత్సరంలో సీఈసీలో కోడెల అపర్ణ 903, ఎంపీసీలో శ్రీజ 886, బైపీసీలో హరిణి 837 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అభినందించారు. అదే విధంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో రస్మిత 946, ఎంపీసీలో అర్చన 933, వర్షిత 925, మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో వరలక్ష్మి 460, హరిక 454, శ్రీజ 448, స్వాతి 427, వర్షిణి 413, కీర్తన 405, నవ్యశ్రీ 404, బైపీసీ విభాగలోంలో ప్రియాంక 415, సింధూజ 404 మార్కులు సాధించగా విద్యార్థులను కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్22: ఇంటర్ ఫలితాల్లో మల్యాల మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. ఫస్టియర్ 27.5శాతం, సెకండియర్‌లో 69.11శాతం ఉత్తీర్ణత సాదించారని ప్రిన్సిపాల్ వివరించారు.

జూలపల్లి, ఏప్రిల్ 22 : మండలంలో ఫస్టియర్‌లో 270 మంది విద్యార్థులకు 120,సెకండియర్‌లో 260 మందికి 186 మంది ఉత్తీర్ణులయ్యారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్స్ విశ్వప్రసాద్, షాదుల్, శ్రీలత అభినందించారు.

ఓదెల, ఏప్రిల్ 22: మండలంలోని ప్రభుత్వ కళాశాల, కస్తూర్బాగాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రభుత్వ కళాశాల ప్రథమ సంవత్సరంలో 44మందికి 25మంది పాసు కాగా 56.8శాతం, రెండవ సంవత్సరంలో 37కు 32మంది ఉత్తీర్ణులై 86.4 శాతం వచ్చింది. కస్తూర్బాగాంధీలో ఫస్టీయర్‌లో 96.1శాతం, సెకండ్ ఇయర్‌లో 100శాతం ఉత్తీర్ణత జరిగింది. మోడల్ స్కూల్‌లో ఫస్టియర్‌లో 78శాతం, సెకండ్ ఇయర్‌లో 91శాతం ఉత్తీర్ణత సాధించారు.

ధర్మారం, ఏప్రిల్22: నంది మేడారం తెలంగాణ రాష్ట్ర బాలుర గురుకుల కళాశాల అగ్రగామిగా నిలిచింది. ఈ కళాశాల నుంచి ఫస్టియర్, సెకండియర్ 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ విద్యాసాగర్ తెలిపారు. మల్లాపూర్ టీజీఎస్ డబ్ల్యూ ఆర్ జెసి ఫస్టియర్‌లో 98 శాతం, సెకండియర్‌లో 99 శాతం ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ దేవసేన తెలిపారు. నంది మేడారం టీజీఎస్ డబ్ల్యూఆర్‌జేసీ సి ఫస్టియర్‌లో 91 శాతం, సెకండియర్‌లో 95 శాతం ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యుగేంద్ర లక్ష్మి వెల్లడించారు. ధర్మారం మండల కేంద్రంలోని మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 57 శాతం, సెకండ్ ఇయర్ లో 84 శాతం ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలిపారు. ధర్మారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫస్టియర్‌లో 42 శాతం, సెకండియర్‌లో 57 శాతం ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపల్ అనంత రామ కృష్ణ తెలిపారు.

జ్యోతినగర్, ఏప్రిల్ 22: రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 59మంది విద్యార్థులకు గాను 43మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 50మందికి గాను 47మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రిన్సిపాల్ మోహన్ విద్యార్థులను అభినందించారు.

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, ఏప్రిల్ 22 : సుల్తానాబాద్ ప్రభు త్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ప్రతిభను చూపారని ప్రిన్సిపాల్ ఎన్.రామచంద్రారెడ్డి అన్నారు. సెకండియర్‌లో 82 శాతం, మొదటి సంవత్సరంలో 68 శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. గర్రెపల్లి మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులను ప్రిన్సిపల్ గోల్డీబల్బీర్ కౌర్ అభినందించారు. మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులు సెకండియర్‌లో 96 శాతం ఉత్తీర్ణత సాధించారు.

కమాన్‌పూర్, ఏప్రిల్22: గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 95.38, సెకండియర్‌లో 89 శాతం ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ముత్తారం, ఏప్రిల్ 22: దర్యాపూర్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల, ముత్తారం ప్రభుత్వం జూనియర్ కళాశాలు విద్యార్థులు ప్రతిభ చూపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయ కళాశాలల ప్రిన్సిపాల్స్ అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**పాస్ పోర్ట్ పోయినది**
తేది: 18-4-2025 శుక్రవారం రోజున NTPC, మాతంగి కాలనీలోని మా ఇంటి వద్ద నుండి మేడిపల్లి సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యంలో నాయొక్క ఒరిజినల్ Passport (No: RA8322423) పోయినది. దొరికిన వారు సంప్ర: M. యశ్విక D/o. M. ప్రణయ్ కుమార్
సెల్: 99125 00330

**పాస్ పోర్ట్ పోయినది**
తేది: 18-4-2025 శుక్రవారం రోజున NTPC, మాతంగి కాలనీలోని మా ఇంటి వద్ద నుండి మేడిపల్లి సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యంలో నాయొక్క ఒరిజినల్ Passport (No: PB2187213) పోయినది. దొరికిన వారు సంప్ర: G. జ్యోత్స్న D/o. G. శ్రీనివాస్.
సెల్: 99125 00330

**పాస్ పోర్ట్ పోయినది**
తేది: 18-4-2025 శుక్రవారం రోజున NTPC, మాతంగి కాలనీలోని మా ఇంటి వద్ద నుండి మేడిపల్లి సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యంలో నాయొక్క ఒరిజినల్ Passport (No: S5081107) పోయినది. దొరికిన వారు సంప్ర: ప్రణయ్ కుమార్ M, S/o. రవీందర్ M.
సెల్: 99125 00330

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189



సాయం అందజేస్తున్న కోరుకంటి చందర్

## ఆటోవాలాలకు అండగా ఉంటా

గోదావరిఖని, ఏప్రిల్ 22: ఆటోవాలాలకు అండగా ఉంటానని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్థానిక తిలక్‌నగర్‌డౌన్ ఆటో యూనియన్ సభ్యుడు మల్లయ్య కూతురు వివాహానికి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు, చందర్ రూ.10వేలు అందించారు. ఇక్కడ మాజీ కార్పొరేటర్ పెంట రాజేశ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు మాతంగి సురేశ్, ప్రధానకార్యదర్శి రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నారాయణదాసు మారుతి, రామ్, రాజు, బుర్రి వెంకన్న ఉన్నారు.

## జీతా భత్యాల కోసం ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికుల నిరసన



నిరసన తెలుపుతున్న ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికులు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 22: జీత భత్యాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆర్ఎఫ్‌సీఎల్ మెకానికల్ విభాగం కార్మికులు ఆర్ఎఫ్‌సీఎల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం విధులు బహిష్కరించారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు అంబటి నరేశ్ మాట్లాడుతూ వెంటనే కార్మికుల జీత భత్యాలను చెల్లించాలని, లేనిపక్షంలో ప్లాంటులో ఉత్పత్తిని నిలిపివేసి ధర్నాకు దిగుతామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.నాయకులు రత్నం, శ్రీనివాస్, కొమురన్న, అఫ్జల్, తన్నీరు నరేశ్, రవి, నయిమ్, శ్రీనివాస్, రమేశ్, ప్రకాశ్, మహేందర్, సతీశ్ ఉన్నారు.

# ‘భూ భారతి’పై అవగాహన సదస్సులు

కమాన్‌పూర్, ఏప్రిల్ 22: మండలంలోని నాగారం రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహ కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, తాసీల్దార్ వాసంతి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

రామగిరి, ఏప్రిల్ 22: సెంటినరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీవో సురేశ్, తహసీల్దార్ సుమన్, రైతులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాల పరిశీలన**

మండలంలోని బేగంపేట, నవాబ్‌పేట, కల్వచర్లలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ వేణు సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుం ధాన్యం సేకరించాలని సూచించారు.

# మాల నాయకులను అవమానిస్తే సహించేది లేదు

మంథని, ఏప్రిల్ 22: మాల కులానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులను అవమానిసస్తే సహించేది లేదని మాల సంఘం నాయకుడు రవీందర్ అన్నారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో కొంత మంది మాల కులానికి చెందిన నాయకులు ఒకే కుటంబానికి, ఒకే వ్యక్తికి బానిసగా ఉంటూ తమ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. మంథని నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు సూచనల మేరకు ఎంపీ వంశీకృష్ణకు నియోజకవర్గంలో పార్టీ కేడర్ సహకరించడం లేదని ఆరోపించారు. మాల కులానికి చెందిన ఎంపీని అవమానిస్తున్నా ఇంకా ఆ పార్టీలోనే ఒక వ్యక్తికి మాత్రమే బానిసలుగా కొంత మంది మాల నాయకులు ఉంటున్నారన్నారు. మాల కులానికి సంబంధించిన నాయకులు కళ్లు తెరిచి పార్టీలకు అతీతంగా మన నాయకులకు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల కుల సంఘం నాయకులు ఎరుకల రవి, కారెంగుల సుధాకర్, సమ్మయ్య, బడికెల శ్రీనివాస్, సుధాకర్, పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికిచర్యలు

పెద్దపల్లి, ఏప్రిల్22: పెద్దపల్లి సర్కిల్‌లో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఈ కంకటి మాధవరావు తెలిపారు. ఫోన్ ఇన్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల విద్యుత్ కనెక్షన్ పొందిన 82 మందికి ఫోన్ చేయగా 26 మంది స్పందించారు. విద్యుత్ కనెక్షన్ మంజూరులో ఎమైన ఇబ్బందులు ఉన్నాయని, స్టాఫ్ సకాలంలో మీటర్‌ను బిగించి కరెంట్ ఇచ్చారని అడగగా, సకాలంలో స్పందించి సమస్యలను సత్వరమే పరిస్కరిస్తున్నారని వినియోగదారులు తెలిపినట్లు ఎస్ఈ వెల్లడించారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత ఏఈ, ఏడీఈ, డీఈ సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్( టెక్నికల్) బీ రవి, ఏడీఈ సుగుణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్ సర్క్యులర్ విడుదల

గోదావరిఖని, ఏప్రిల్ 22: సింగరేణి కార్మికుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్ సర్క్యులర్‌ను యాజమాన్యం విడుదల చేసినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. గతంలో 2000 ర్యాంకుతో ప్రభుత్వ కళాశాలలో సీటు వస్తే రూ.10,000 స్కాలర్‌షిప్ లభించగా, ఏడాదికి 57మందికి గాను 6,8 మందికి మాత్రమే వచ్చేదని తెలిపారు. ఏఐటీయూసీ స్ట్రక్చర్ సమావేశంలో మాట్లాడి 2000 ర్యాంకుకు బదులు 8000 ర్యాంకు వరకు రూ.10వేల పారితోషికం ఇవ్వడానికి ఒప్పించగా తాజాగా సర్క్యులర్ జారీ అయినట్లు వివరించారు.

## సింగరేణి లో ఉద్యోగం రావడం వరం

రామగిరి ఏప్రిల్ 22 : సింగరేణి లో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 8 మందికి మంగళవారం జీఎం కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రరెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,డీవైపీఎం. వీ సునీల్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్22: మండల కేంద్రానికి చెందిన దొప్ప సంతోష్(35) కరీంనగర్-హైదరాబాద్ హైవే పై కొత్తపల్లి శివారులో కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతోకాల్వశ్రీరాంపూర్ లో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సంతోష్ డీసీఎం వ్యాన్ లో మక్కజొన్న కంకుల లోడ్ తో హైదరాబాద్ కు వెళ్లి మంగళవారం తిరిగి వస్తున్నాడు. కొత్తపల్లి శివారులో వ్యాన్ దిగి మంచినీళ్ల కోసం రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టడంతో సంతోష్ అక్కడికక్కడే చనిపోయాడు.మృతునికి భార్య స్రవంతి, తండ్రి కనుకయ్య, తల్లి లక్ష్మి ఉన్నారు. తమ కుమారుడు మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కలిచి వేసింది. అందరితో కలివిడిగా ఉండే సంతోష్ అకాల మృతి పట్ల కాల్వశ్రీరాంపూర్ లో విషాదం నెలకొంది.

## సారూ..ఆఖరి ‘తడి’ తడుపాలే

జూలపల్లి, ఏప్రిల్ 22 : సారూ ప్లీజ్ ఆఖరి తడికి సాగునీళ్లు ఇయ్యాలే..చేతికచ్చే పంటలు నీళ్లలేక ఎండిపోతున్నయ్..ఎట్లైనా పంటలను కాపాడి ఆదుకోవాలంటూ ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు మండల రైతులు గోడు వెళ్లబోసుకున్నారు. పత్తిపాక సింగిల్ విండో ఆధ్వర్యం లో అబ్బాపూర్ పోశమ్మ తల్లి గుట్టల వద్ద మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చిన లక్ష్మణ్ కుమార్‌ను రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు. నంది మేడారం రిజర్వాయర్ నుంచి అఖరి తడి తడపడానికి ప్రయత్నిస్తానని విప్ హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ రూప్లానాయక్, విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్22: మూడు రోజులుగా ఎండలు రామగుండంలో దంచికొడుతున్నాయి. మంగళవారం రామగుండంలో గరిష్టంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వేడి గాలుల ప్రభావం అధికంతో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉష్ణోగ్రత గరిష్టంగా ఉంది. మూడు రోజుల క్రితం 40.2 డిగ్రీల ఉష్ణోగ్రత నుంచి వరుసగా 41.4డిగ్రీలు, 42.3డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ఎండవేడికి నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లోని రోడ్లు ఒక్కసారిగా నిర్మానుష్యంగా మారాయి. గత ఏడాది మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతల నమోదుతో రామగుండం ఆరెంజ్ జోన్‌గా ప్రకటించారు. మరో రెండు రోజులు ఉష్ణోగ్రతలు ఇలాగే ఉంటే ఆరెంజ్ జోన్‌లోకి వెళ్లనుంది.

## ‘తొలిమెట్టు’ను పకడ్బందీగా అమలు చేయాలి



సర్టిఫికెట్ తీసుకుంటున్న హెచ్ఎం సతీశ్ బాబు, టీచర్ దేవరనేని లక్ష్మి

పెద్దపల్లి, ఏప్రిల్22: తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. తొలిమెట్టు కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయుల అభినందన సభ కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. జూన్‌లో ఉద్యోగ విరమణ పొందనున్న కల్వచర్ల కాంప్లెక్స్ హెచ్ఎం శోభన్ రావు, మల్యాల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సత్యలక్ష్మి లను సన్మానించారు. కార్యక్రమంలో డీఈవో డీ మాధవి, పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రికి ఎమ్మెల్యే వినతి

ఓదెల, ఏప్రిల్ 22: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే విజయరమణారావు మంగళవారం వినతి పత్రం అందజేశారు. హైదారాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి చాంబర్‌లో ఓదెల మల్లన్న ఆలయంలోని ఒగ్గు పూజారులతో కలిశారు. ఒగ్గు పూజారులకు దేవాలయం నుంచే వచ్చే పర్సంటీజీని కూడా పెంచాలని విన్నవించారు. ఎమ్మెల్యే వెంట ఒగ్గు పూజారుల సంఘ నాయకులు గుంటి చేరాలు, మొగిలి సంపత్, దేవయ్య, గంగయ్య తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మారం, ఏప్రిల్22: ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు, కమ్మర్ ఖాన్ పేట, లంబాడి తండా ( కే)లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మండలానికి మంజూరైన నిధుల వివరాలు వెల్లడించారు. ఖిలావనపర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర పోస్టర్లను ఈవో కాంతారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పోలుదాసరి సంతోష్‌తో కలసి విడుదల చేశారు. కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్,ఏప్రిల్22: చిన్నకల్వల పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెరుకపల్లి, మియ్యాపూర్, చిన్నబొంకూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్‌రావు, రైతులు, నాయకులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి సాయం

పెద్దపల్లి,ఏప్రిల్22: పెద్దపల్లిలోని బంధంపల్లికి చెందిన పిడుగు సతీశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి పెద్దపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 75వేలు సాయం చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు వేల్పుల రమేశ్ తెలిపారు. కార్యదర్శి బోడకుంట రాంకిషన్, సాదుల వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్ అగర్వాల్, బెల్లంకొండ జైపాల్ రెడ్డి, మట్ట రాంరెడ్డి, జడల సురేందర్, దుబాసి కుమార్, జంగ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## చేపల ఉత్పత్తిని పెంచేందుకు ప్రోత్సాహకాలు

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్22: దేశంలో చేపల ఉత్పత్తి స్థాయిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం మత్స్య పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ, ఆక్వాకల్చర్ మౌలిక సదుపాయల అభివృద్ధి నిధి(ఎఫ్ఐడీఎఫ్) ఏర్పాటు చేసిందని, జిల్లాలోని అర్హులైన ఎస్సీలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో మత్స్య, పశుసంవర్ధక శాఖ, పాడిపరిశ్రమ, మత్స్య, ఆక్వాకల్చర్ మౌళిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఎఫ్ఐడీఎఫ్)ఆధ్వర్యంలో ఎస్సీ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇక్కడ ఫిషరీస్ ఈడీ నరేశ్‌కుమార్ నాయుడు, ఎన్ఎఫ్‌డీబీ ఈడీ ఈ నెహ్రూ, ఎన్ఎఫ్‌డీబీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ దీప సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై టీబీజీకేఎస్ వినతి



వినతిపత్రం అందజేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

గోదావరిఖని, ఏప్రిల్ 22: సింగరేణి గని కార్మికుల సమస్యలు, సంస్థ పరిరక్షణకు టీబీజీకేఎస్ దశల వారి పోరాటంలో భాగంగా జీడీకే 2ఇంక్లైన్ హెచ్‌వోడీకి వినతిపత్రం అందజేసింది. ఆర్జీ-1 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘం నాయకులు హెచ్‌వోడీని కలిసి పలు సమస్యలు విన్నవించారు. సింగరేణి పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలను విస్తృత పరుచడం, సంస్థ ఉనికికే ప్రమాదంగా ఉన్న బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, మెడికల్ రెఫరల్ విధానాన్ని సులభతరం చేయాలని, కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీటిని కల్పించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇక్కడ టీబీజీకేఎస్ సెంట్రల్ నాయకులు పొలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, భాస్కర్, దేవేందర్, నరేశ్, తదితరులు ఉన్నారు.

**ఓసీపీ -2లో**



ఓసీపీ -2లో వినతి పత్రం ఇస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

రామగిరి ఏప్రిల్ 22: తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలనీ, సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత నీటి సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో అన్ని గనులు, వివిధ విభాగాల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు రవిశంకర్, గండి శ్రీనివాస్, వీరగోని సంతోష్ , సుద్దాల తిరుపతి, వెంకటేశ్వర్లు, దాసరి మల్లేష్, దేవ శ్రీనివాస్, ఊరడి రమేశ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, మోహన్, సుగుణాకర్ రావు ,మూగ శ్రీనివాస్ ,ప్రదీప్, తాటికంటి శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ ,అంబటి చిరంజీవి, సంజీవ్, అట్టెబాబు జోసెఫ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.